# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 420 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.24.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# "గురువు గొప్పతనం..!

## సమాజపు గంభీరతనం..!

## "గురువు నీ పాద పంకజమున, గురువు నీ శరణాగతి..." వేమన

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఎ జూలై 23:**

విద్య అన్నది భవిష్యత్‌కు పునాది. ఆ విద్యను మన జీవితాలలో వెలిగించే వారు "గురువులు". అలాంటి వెలుగుముద్దులుగా నిలిచిన వారు ఆర్. కోటేశ్వరరావు – శాంతకుమారి దంపతులు. ఈ ఇద్దరు మహనీయులకు పూర్వ విద్యార్థుల నుండి ఘన కృతజ్ఞత సభ నిర్వహించబడింది.

1973లో నుగురు వెంకటాపురం పాఠశాల పదవ తరగతి విద్యార్థులుగా మార్గనిర్దేశం పొందిన పలువురు ఇప్పుడు జీవితాల్లో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారు ఇటీవల హైదరాబాద్‌లోని కోటేశ్వరరావు దంపతులను ఆయన నివాసంలో కలసి, గత జ్ఞాపకాలను తలుచుకుంటూ తమకు దారి చూపిన గురువులకు కృతజ్ఞతగా ఓ భావోద్వేగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పిన వాక్యాలు సమాజపు ప్రతి మూలలోనూ ప్రతిధ్వనించాల్సిన గొంతుల్లా వినిపించాయి.

"మా జీవితాల్లో మీరు నాటిన విలువల విత్తనాలే, నేడు విజేతలుగా మమ్మల్ని నిలబెట్టాయి. మీరు చెప్పిన పాఠాలు సమాజం మేల్కొల్పేలా జీవితాన్ని బంగారు భవితం చేసుకునేలా, జీవన పాఠశాలలో గాఢంగా నాటబడ్డాయి."

పాల్గొన్న అలనాటి పదవ తరగతి పూర్వ విద్యార్థులు: ఆర్ ఆర్ రాణి శాంతకుమారి, ముత్యాల డాక్టర్ కూతురు ఇందిరా మంగతాయారు తదితరులు...!

వారు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ, అప్పటి తరగతుల జ్ఞాపకాలు, గురువుల బోధనా శైలి, ప్రేరణాత్మక పాఠాలు గుర్తుచేసుకున్నారు. గురువుల పాఠశాలలోని చిన్న చిన్న అలవాట్లు ు "పాఠం చెప్పే ముందు జీవిత విలువలు నేర్పే పద్ధతులు", "కఠిన పరిస్థితుల్లో ఆశ చూపే మాటలు" ు ఇవన్నీ ఇప్పుడు వారికి వ్యక్తిత్వంగా నిలిచాయని తెలియజేశారు.

ఒక విద్యార్థి కన్నీటి గొంతుతో ఇలా అన్నారు:

"మీరు మాకు చెప్పిన 'చదువు అనేది గుర్తింపు కోసం కాదు ు సమాజానికి ఒక శ్రద్ధతో, బాధ్యతతో పని చేయడానికే' అనే మాటలు, జీవితమంతా వినిపిస్తూనే ఉంటాయి."

గురువు అంటే ఎవరు?

"అన్నదానానికంటే విద్యాదానం మిన్న
ఆ తత్త్వబోధకుడె గురువు
ఆత్మ జ్ఞాన దర్శికి, సమానులు లేరు
అట్టి వారి సేవే గొప్పతనం!"





ఈ సభలో అందరి నోటా వెలసిన మాట ఇదే ు

"గురువు తలపునే మాకు ఉత్తమ పదవులు దక్కాయి. మీ వల్లే మేము ఉన్నాం. మీరు మాకు చూపిన మార్గమే, మేం నడుస్తున్న దారిగా మారింది."

సమాజపు మార్గదర్శకులు

ఈ సమ్మేళనం ఒక సమావేశం మాత్రమే కాదు ు అది ఒక సందేశం. సమాజాన్ని వెలుగులోనికి నడిపించగల గురువులు ఉన్నంతకాలం, పూర్వ విద్యార్థులుగా మేం ఎప్పటికీ సన్మానించే ఋణంగా భావిస్తాం. ఈ సంఘటన ఏ ఒక్కరినైనా మేల్కొలిపేలా, విద్యను విలువగా చూసేలా చేస్తుంది.

"గురువులు ఉంటే... పాఠశాలలు లైట్లు వెలిగించే చోట్లే కాదు ు హృదయాలను వెలిగించే ఆలయాలవుతాయి!"

"విద్య లేని శిశువు గురువు లేని సమాజం...!
రెండూ దివ్య వెలుతురులేని జీవితం..!"

"శిల్పిగా మన జీవితాల్ని మలిచిన గురువులకు ఓ ముద్దు ప్రణామం!"

ఈ కథనం ఒక శ్రద్ధాంజలి కాదు ు ఇది ఒక గౌరవ గీతం. ఈ దేశానికి నిజమైన సంపద ు విద్య, విజ్ఞానం, విలువలు నాటగలిగే గురువులే. అలాంటి గురువులు ఈ కథనంలో ఉదయించారు. వారికి కృతజ్ఞతగా మనం చెయ్యగలిగేది ు వారి ఆశయాలను కొనసాగించడమే.






## ఆగస్టు 2న పీఎం కిసాన్ నిధులు జమ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

రైతన్నలకు భారీ గుడ్ న్యూస్. ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన 20వ విడత సహాయ నిధులు ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి. పీఎం నరేంద్ర మోడీ వారణాసి పర్యటన ఆగస్టు 2న ఉండగా.. ఆరోజు జరిగే బహిరంగ సభలో ఈ నిధులను విడుదల చేయనున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. కాగా గతంలో కూడా ప్రధాని వారణాసి పర్యటనలో ఉన్నపుడే 17వ విడత నిధులు విడుదల చేసారు. అయితే కేంద్రం ఇవ్వనున్న రూ.2 వేల సహాయంతోపాటు ఏపీ కూటమి ప్రభుత్వం అందజేయనున్న రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు కూడా ఆరోజే ఏపీ రైతుల అకౌంట్లో జమ కానున్నట్టు సమాచారం.

## కాలం సృష్టించుకున్న యోధుడు మోడీజీకి రిటైర్మెంట్ లేదు.

### స్పష్టం చేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ జీ




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

మోడీ... మోడీ... మోడీ...
మోడీ... తాత కాకున్నా తాత పేరు, నానమ్మ పేరు, నాన్న పేరు, అమ్మ పేరు చెప్పుకుని రాజకీయంలోకి వచ్చిన పాలక్ పుంతి కాదు...
మోడీ... 75 ఏండ్ల యువకుడు...
మోడీ... అలసట లేకుండా రోజుకు 18 గంటలు పనిచేసే సామర్థ్యం...
మోడీ... ఒక్కరోజు కూడా సెలవు తీసుకొని సేవకుడు...
మోడీ... ఓటమి ఎరుగని ధీరుడు, వీరుడు...
మోడీ... అవినీతి మచ్చలేని మహారాజు...
మోడీ... శత్రు దేశాలకు, ఉగ్రవాదులకు సింహ స్వప్నం...
మోడీ... అందరి పట్ల ప్రేమను చూపే శ్రీరాముని తత్వం...
మోడీ... 140 కోట్ల ప్రజల మనసు గెలుచుకున్న యోధుడు...
మోడీ... భారత్ ను విశ్వగురు చేసే దేశ భక్తుడు...
మోడీ... ప్రజలకు మంచి చేయడంలో రేసుగుర్రంలా పరుగెత్తె సామర్థ్యం...
రాజు ఎక్కడున్నా రాజే...
కర్మయోగి ఎక్కడున్నా యోగే...
మోడీ... ఎక్కడున్నా మోదీనే...
వందేమాతరం

## ఎల్లుండి తెలంగాణ కేబినెట్ సమావేశం మహిళలకు రూ.2500పై చర్చ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

ఈనెల 25న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో మహాలక్ష్మి పథకంలో భాగంగా 18ఏళ్లు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2,500 అందించే దానిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కాగా అన్ని విభాగాల నుంచి కేబినెట్ సమావేశానికి నివేదికలు పంపించాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు. అటు – రిజర్వేషన్ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండటంతో దానిపైనా చర్చించే అవకాశముంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. అనంతరం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు. దాని తర్వాత రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా రాష్ట్రంలోని మహిళలకు రూ.2500 అందించే పథకం అమలుపై ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు



ముందే..మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం జమ చేసే ఈ స్కీమ్‌ను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలకు గణనీయమైన ఆర్థిక భరోసాను అందించడంతో పాటు, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని చేకూర్చనుంది.

## బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి.

### సీఎం నేతృత్వంలో ఢిల్లీకి బృందం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ 23**

హైదరాబాద్, జూలై 23 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో లోక్‌సభ, రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. అన్ని పార్టీలు, ఎంపీల మద్దతు కూడగట్టేందుకు సీఎం రేవంత్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్తున్నట్టు వెల్లడించారు. పంచాయతీరాజ్‌శాఖలో 50% రిజర్వేషన్ పరిమితిని తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందనే ఆర్డినెన్స్ తీసుకొచ్చామని, ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు.

బిలీగల్ నోటీసులకు భయపడను..




బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పంపించిన లీగల్ నోటీసులపై భట్టి స్పందిస్తూ 'నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను. లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తిని కాదు. సమయం వచ్చినప్పుడు పార్టీ నుంచి వ్యక్తిగతంగా స్పందిస్తా' అని తెలిపారు.

# “ఉన్న దారే పాడైంది...!

## ఎవరి నిర్లక్ష్యానికి ప్రజల ప్రాణాలు బలి కావాలి..?

## చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు





**ములుగు జిల్లా, జూలై 23 నివాస్ న్యూస్ జిల్లా ప్రతినిధి:**

“ప్రభుత్వాలు మారినా, పాలనలో మార్పు ఎందుకు రాలేదు?” అని ప్రజలు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు.

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం వద్ద ఉన్న ప్రధాన రహదారి పరిస్థితి చూస్తే... అభివృద్ధి అనే మాటలన్నీ నాటకంలా అనిపిస్తున్నాయి.

ఒక్క బ్రిడ్జి లేక ప్రజలు నరకం అనుభవిస్తున్నారు

వెంకటాపురం మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. కానీ అధిక బరువుతో వచ్చే లారీల కారణంగా ఈ మార్గంలోని బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమై సంవత్సరం కాలంగా పడిపడి ఉంది. ఈ విషయం గురించి:

ప్రజలు ఏడుస్తున్నారు

అధికారులు మౌనంగా ఉన్నారు

ప్రజా ప్రతినిధులు మళ్లీ తమకు దారి మార్చుకున్నారు!

ఉదాహరణకు, ఒక గర్భవతి మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఈ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రాణానికి ముప్పు ఏర్పడింది అనే సంఘటనలు స్థానికులు చెబుతున్నారు.

విద్యార్థులు స్కూళ్లకు వెళ్లేందుకు, రైతులు పంట రవాణాకు, ఉద్యోగులు డ్యూటీలకు వెళ్లేందుకు ఇదే మార్గం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

“ఇదేనా చేతల ప్రభుత్వం?”

ఎన్నికల సమయంలో “మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు – చేతల ప్రభుత్వం” అని వేదికలపై దహదహలాడిన నాయకులు – ఇప్పుడు బ్రిడ్జి కూలిపోయిన మాటకు కనీస స్పందన కూడా ఇవ్వడం లేదు.

గత ప్రభుత్వాలపై విమర్శలు చేసిన వారు, ఇప్పుడు ప్రజల కష్టాలకు కారణమైన వాస్తవాలను ఎదుర్కొనలేక మౌనంగా ఉండటం బాధాకరం.

చుంచు కుమార్ ఆగ్రహం

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఈ విషయంపై స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు:

“తెలంగాణలో మంత్రులు ఉన్నారు, ఎమ్మెల్యేలు ఉన్నారు, కానీ ఒక్కరైన నాయకుడు కూడా ఈ బ్రిడ్జి వద్దకు రాలేదు. ప్రజలు పడుతున్న బాధలు చూసే పాలన ఎక్కడ ఉంది? ఇది పాలనా వైఫల్యానికి? ఆంధ్రప్రదేశం రాష్ట్ర అభివృద్ధికి చెరగని మచ్చ” అని అన్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి – శాశ్వత పరిష్కారమే మార్గం

చుంచు కుమార్ డిమాండ్ చేశారు:

“తాత్కాలిక మరమ్మతులు పనికిరావు. శాశ్వతంగా నూతనంగా బలమైన బ్రిడ్జిని నిర్మించాలి. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఇకనైనా ఆగాలి. ఇది ప్రజల పట్ల ప్రభుత్వ నైతిక బాధ్యత.”

ప్రజల గొంతుక వినండి! అభివృద్ధి మాటల్లో కాదు – చర్యల్లో కనిపించాలి

ప్రభుత్వం నిజంగా ప్రజల పక్షాన ఉంటే:

సమస్యను మౌనంగా గమనించకూడదు

ప్రజల ప్రాణాలతో రాజకీయాలు ఆడకూడదు

ఎమ్ఎల్ఏలు దారి మార్చుకోవడం కాదు, దారి సరిచేయడమే కర్తవ్యం

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన తాసిల్దార్ పున్నం చందర్



సీరోల్ జూలై 23(నివాస్ న్యూస్): మండలం మన్నెగూడెం రెవెన్యూ గ్రామంలోని దుబ్బగడ్డ మోదుగడ్డ తండాలో సీరోల్ మండల తాహసిల్దార్ పున్నం చందర్ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఆకేరు ప్రవహించే దుబ్బగడ్డ తండా గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వర్షం ప్రభావితం రాబోయే రెండు మూడు రోజులలో ఎక్కువగా ఉంటుందని, వీలైతే పునరావృత కేంద్రాలకు తరలించాలని, శానిటైజేషన్ చేయాలని ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, గ్రామ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామ కార్యదర్శికి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరగాలపై అవగాహన కార్యక్రమం

## సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్



సీరోల్ జూలై 23(నివాస్ న్యూస్ )మండలం సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సీరోల్ ఎస్ఐ గండ్ర సంతోష్ ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు సూచించారు బుధవారం రోజున పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబన్ నేరగాళ్లు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతూ మనలని అయోమయంలో పడేసి వారికి కావాల్సిన వివరాలను సేకరిస్తారు. సైబర్ని నేరగాళ్లు డిజిటల్ అరెస్టు సైబర్ స్టాకింగ్ వర్క్ ఫ్రం హెూం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ కొన్నిసార్లు భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు కాజేస్తారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్లను స్పందించవద్దు. ఈ నేరగాళ్లు కారణంగా మీరు ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ సమాజంలో ఇంటర్నెట్ టెక్నాలజీ వినియోగం పెరిగింది మీ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో నమోదు చేయవద్దు ఈ సోషల్ మీడియా కారణంగా కూడా అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది , గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు అందవలసిన సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో అందేలా చూడాలి

### ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క కౌశలాలను అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెంలోని భవితా కేంద్రాన్ని సందర్శించి, దివ్యాంగ పిల్లలతో,వారి తల్లిదండ్రులతో ఇంటర్ యాక్ట్ అయిన విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలకు అందవలసిన సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క కౌశలాలను అభివృద్ధి పరచుకొని, సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే విధంగా ఈ భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. దివ్యాంగ పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలాస్,ఉన్నత విద్యాశాఖ కమీషనర్ దేవసేన అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ రాజీవ్ మదన్ మోహన్,ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి,జిల్లా కోఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్,సైదులు,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడికి వాన గండం

ప్రత్తిపాడు : మండలంలోని వంగిపురం మండల పరిషత్ పాఠశాల (బి.ఎఫ్.ఎస్)ను గత ప్రభుత్వ హయాంలో నాడు–నేడు పనుల్లో భాగంగా తీర్చిదిద్దారు. అయితే అవన్నీ హంగులే మినహా సమస్యల పరిష్కారం కాదని బుధవారం నాటి వర్షంతో తేటతెల్లమైంది. వర్షపడిన ప్రతి సందర్భంలోనూ ఈ పాఠశాలల తరగతి గదుల్లోకి దాదాపు మోకాళ్లలోతు నీరు వస్తుంటుంది. వీటిని మోటార్లతో బయటకు తోడించినా మళ్లీ ఊరతాయి. ఎండలు వచ్చేవరకూ ఇదే దుస్థితి. కొన్నేళ్లపాటు ఇలాంటి దుస్థితిని అనుభవిస్తున్న పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులను తల్లిదండ్రులు ఇతర ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసినా విద్యార్థుల సంఖ్య పెరగకపోగా తగ్గుదలే కనిపిస్తోంది. తల్లిదండ్రులు ఇళ్లకు వెళ్లి ఎంత నచ్చజెప్పినా వారి పిల్లల్ని తమ బడిలో చేర్చడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాఠశాల భవనాన్ని కూల్చేసి మెరుగైన వసతులతో కొత్త భవనాలు నిర్మిస్తే పిల్లల్ని చేర్పిస్తామని స్థానికులు అంటున్నారు.

## చిన్న చింతకుంటలో రాధాకృష్ణ విగ్రహ ఆవిష్కరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి




నివాస్ న్యూస్ ప్రతినిధి. చిన్న చింతకుంట.మండల పాఠశాలలకు చెస్ బోర్డుల పంపిణీ విద్యా అభివృద్ధికి మరో మెట్టు రూ. 2.70 కోట్లతో ఉంద్యాల తాండవర బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండలంలో జరిగిన పలు అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి తో పాటు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే.మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యంగా, చిన్న చింతకుంట మండలంలోని జడ్పీహెచ్ఎస్. పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి, మహానేత, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థకు ప్రేరణనిచ్చే వ్యక్తిత్వం అయిన రాధాకృష్ణ విగ్రహం స్థాపన చేసిన అధ్యాపక బృందాన్ని మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం, పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులు పంపిణీ చేశారు. ఇందుకు అదనంగా, ఉంద్యాల మెయిన్ రోడ్ నుండి తాండవర గ్రామానికి దాదాపు రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని మంత్రి శుభారంభించారు.

ఈ రహదారి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, “విద్య, వృద్ధి, రవాణా అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇవి మా సంకల్పానికి అద్దంపడే చిహ్నాలు” అని పేర్కొన్నారు.

## గర్భిణీ మహిళకు బాసటగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి

**బొల్లారం: జులై 23 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఆరోగ్య సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలో తెలియక అవస్థలు పడుతున్న ఓ మహిళకు బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బాసటగా నిలిచారు. ఇతర రాష్ట్రం నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చి గర్భవతిగా ఉన్న ఓ మహిళ వైద్య సదుపాయం ఎక్కడ అందుబాటులో ఉంటుందో తెలియక ఆనంద్ కృష్ణారెడ్డి సహాయం కోరింది. దీంతో ఆయన స్పందించి ఆమెను బొల్లారం మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల దగ్గరకు తీసుకెళ్ళారు. ఆమెను వారికి అప్పగించి ఆమెకు వైద్య సదుపాయం కోసం సహకారం చేయాలని కోరారు. ఆమెకు వైద్య పరీక్షలు, మందులు ఇప్పించాలని, ఆమెకు ప్రసవం సమయంలో అన్ని విధాలా సహకారం అందించాలని చెప్పారు. అనంతరం ఆయన బయటకు వస్తుండగా అక్కడ ఉన్న గర్భవతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ప్రసవం సమయంలో అత్యవసర పరిస్థితుల్లో వాహనం కావాలంటే తన సొంత వాహనం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడానికి తాను సిద్ధంగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పిలవగానే తనను వెంటబెట్టుకొని తీసుకెళ్ళి వైద్య సదుపాయం కోసం ఏర్పాటు చేసిన ఆనంద్ కృష్ణారెడ్డి కి ఆ మహిళ కృతజ్ఞతలు తెలిపారు.





## విద్యా సంస్థలు బంద్ ప్రశాంతం ఎస్ ఎఫ్ ఐ పి డి ఎస్ యు సంఘాలు

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నర్వ మండల కేంద్రము - పెద్ద కడ్మూర్ జెడ్పీ హై స్కూల్స్ అండ్ ప్రైవేట్ స్కూల్స్ ప్రతిభ, ఎస్ వి ఎం గీత భారతీ స్కూల్స్ బంద్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే యం మహేందర్ పిడిఎస్ యు నాయకులు రామక్రిష్ణ లు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ 8000 కోట్ల రూపాయలు , మెస్ కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ , ఎంఈఓ, డిఈఓ పోస్ట్ లను భర్తీ చేయాలని అలాగే విద్యాశాఖకు మంత్రినీ నియమించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విద్యార్థుల ఖాతాలో జమ చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలని, పెండింగ్ మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, నడుస్తున్న వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలన మార్చాలని , బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు, ఎయిడెడ్ పాఠశాలకు పెండింగ్ నిధులు ఇవ్వాలనీ, విద్యార్థులకు ఆర్టీసీలలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలనీ, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 చట్టాన్ని తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ అలాగే నర్వ మండలంలో ప్రభుత్వ జనరల్ జూనియర్ కళాశాలను తొందరగా ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు గత ప్రభుత్వాన్ని వేడుకున్న ఆపని నెరవేరకుండా చేశాడు కేసీఆర్ చిట్టెం మోహన్ రెడ్డి , ఇప్పటికైనా వాకిటి శ్రీహరి గౌరవ మంత్రి వర్యులు ఎలక్షన్ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ ముట్టడిగాని చలో గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ లీడర్ల ఇళ్ళను గానీ ముట్టడించడం జరుగుతుందని అన్నారు కచ్చితంగా ప్రభుత్వ జనరల్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తారని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నర్వ అశోక్, రాము, శివా, అజయ్, పిడిఎస్ యు నాయకులు పోలన్న, వెంకటేష్ పాల్గొన్నారు..



## ఎల్లుండి తెలంగాణ కేబినెట్ సమావేశం మహిళలకు రూ.2500పై చర్చ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

ఈనెల 25న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో మహాలక్ష్మి పథకంలో భాగంగా 18ఏళ్లు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ. 2,500 అందించే దానిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కాగా అన్ని విభాగాల నుంచి కేబినెట్ సమావేశానికి నివేదికలు పంపించాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు. అటు – రిజర్వేషన్ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండటంతో దానిపైనా చర్చించే అవకాశముంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. అనంతరం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు. దాని తర్వాత రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా రాష్ట్రంలోని మహిళలకు రూ. 2500 అందించే పథకం అమలుపై ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే..మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం జమ చేసే ఈ స్కీమ్‌ను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలకు గణనీయమైన ఆర్థిక భరోసాను అందించడంతో పాటు, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని చేకూర్చనుంది.



# అంత్యక్రియల కొరకు అభ్యర్థన..



గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో (HIV) బాధపడుతూ ఈరోజు తుదిశ్వాస విడిచిన మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి అంత్యక్రియలు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి ఎంతోమందికి సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ జ్యోతి.. అభ్యర్థన మేరకు మీకు తోచినంత ఆర్థిక సహాయం అంత్యక్రియల నిమిత్తం అందించండి .. మీరు అందించే సహాయం అనాధలకు అభాగ్యులకు ఎంతో సహాయపడుతుంది.. **ఆర్కే ఫౌండేషన్ . 7702649709.**

# నేటినుండి విదేశాల్లో పర్యటించనున్న మోడీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

జూలై 23-24 తేదీల్లో యూకేలో, 25-26న మాల్దీవుల్లో పర్యటనలు యూకేలో. భారతదేశం-యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతులపై ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవ వేడుకలకు మోడీ హాజరవుతారు. ముయిజ్జు అధ్యక్షుడయ్యాక మోడీ మాల్దీవులకు వెళ్లడం ఇదే తొలిసారి.

# ఉపరాష్ట్రపతి ఉపఎన్నికే అయినా పూర్తి పదవి కాలం !



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

ఉపరాష్ట్రపతి రాజీనామా చేశారు. ఆమోదం పూర్తి అయింది. ఎన్నికల సంఘం శరవేగంగా ఎన్నిక ప్రక్రియ చేపడుతుంది. ఆరు నెలల గడువు ఈ పదవికి వర్తించదు. అంటే మరో వారంలోనే ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుంది . అయితే చాలా మందికి ఓ డౌట్ ఉంది. జరుగుతోంది ఉపఎన్నికలు కాబట్టి.. మిగిలిన పదవి కాలం మాత్రమే ఉంటుందా లేకపోతే.. పూర్తి పదవి కాలం ఉంటుందా అన్నదే ఆ డౌట్. ఉపఎన్నిక అయినా ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యేవారు పూర్తి కాలం అంటే ఐదు సంవత్సరాల కాలం పదవిలో ఉంటారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 68(2) ప్రకారం, ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు ఆ ఖాళీని భర్తీ చేయడానికి ఉప ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నిక ద్వారా ఎన్నికైన వ్యక్తి పూర్తి ఐదు సంవత్సరాల పదవీకాలం కోసం ఉపరాష్ట్రపతిగా కొనసాగుతారు. అంటే ఉప ఎన్నికైనా సాధారణ ఎన్నికైనా పదవీకాలం ఐదు సంవత్సరాలే ఉంటుంది. ఇది ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన. కొత్తగా ఎన్నికైన వ్యక్తి తన పదవీకాలాన్ని ఆ రోజు నుండి ఐదు సంవత్సరాల పాటు నిర్వర్తిస్తారు. ఇది రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగా కాకుండా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఖాళీ అయిన సమయానికి సంబంధం లేకుండా పూర్తి పదవీకాలం ఉంటుంది. జగదీప్ ధన్ ఖడ్‌కు ఇంకా రెండేళ్ల పదవి కాలం ఉంది. కొత్తగా ఎన్నికయ్యే వారికి రెండేళ్లే పదవి కాలం ఉంటుందని అనుకుంటున్నారు. కానీ ఐదు సంవత్సరాలు ఉంటుంది. అందుకే ఈ పదవి ఎవరిని వరిస్తుందా అన్నదానిపై విస్తృతమైన చర్చ ప్రారంభమైంది. ఇది హఠాత్తుగా జరిగిన పరిణామం కాదు.. ప్లాన్ ప్రకారమే చేశారని చెబుతున్నారు కాబట్టి .. అనూహ్యమైన పేరే తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# పోలవరం పనులపై ప్రత్యేక దృష్టి

తుని : పోలవరం ఎడమ కాలువ పనులపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. బుధవారం మండలంలోని కుమ్మరిలోవ వద్ద జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 120 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.

# విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పలకరించిన ఎమ్మెల్యే




**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 23**

మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో స్వల్ప విద్యుత్ షాక్ కు గురై ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పలకరించి, ధైర్యం చెప్పిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అనంతరం ఆశ్రమం పాఠశాలను సందర్శించి, పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ సిబ్బందికి సూచించారు.


# వనస్థలిపురంలో ఫ్రిజ్లో పెట్టిన బోటీ, చికెన్ తిని ఒకరు మృతిఎనిమిది మందికి అస్వస్థత




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

ముగ్గురి పరిస్థితి విషమంల హైదరాబాద్ వనస్థలిపురంలో ఘటన ఎల్బీ నగర్ ఫ్రిజ్ లో ఉంచిన బోటీ, చికెన్ కర్రీని వేడిచేసి తినడంతో ఒకరు చనిపోగా.. ఎనిమిది మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన హైదరాబాద్ వనస్థలిపురం చింతలకుంటలో జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేటకు చెందిన శ్రీనివాస్ యాదవ్ (46), ఆయన భార్య రజిత(38), ఇద్దరు కూతుళ్లు జస్మిత (15), లహరి (17) వనస్థలిపురం చింతలకుంటలోని ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ యాదవ్ ఫలక్ నుమా ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 20నబోనాల పండుగ సందర్భంగా ఆయన ఇంటికి తల్లి గౌరమ్మ (65), బావమరిది సంతోష్ కుమార్ (39), అతని భార్య రాధిక (34), వారి కూతుర్లు పూర్విక (12), క్రితగ్న(7) వచ్చారు. పండుగ కావడంతో శ్రీనివాస్.. చికెన్, బోటీ తెచ్చాడు. ఆ రోజు తినగా మిగిలిన చికెన్, బోటీని ఫ్రిజ్లో పెట్టారు. సోమవారం మధ్యాహ్నం వేడి చేసుకుని తిన్నారు. సాయంత్రంకల్లా అందరికీ వాంతులు, విరేచనాలు కావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది మందికి బీపీ పడిపోవడంతో వారిని ఐసీయూలోకి చేర్చారు. శ్రీనివాస్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురై మంగళవారం చనిపోయాడు. మృతుడి తల్లి గౌరమ్మ, కూతురు జస్మిత, భార్య రజిత పరిస్థితి విషమంగా ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శ్రీనివాస్ యాదవ్ ఆ బోటీ, చికెన్ ఎక్కడ కొన్నాడు, అక్కడ ఏమైనా తప్పిదం జరిగిందా అనే కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు.

# భద్రాచలం రాకపోకలు నిలిపివేత



**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ జులై 23**

వెంకటాపురం మండలం యాకన్నగూడెం రాళ్లవాగు వద్ద ఉధృతంగా నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేసినట్లు ఎస్ ఐ తిరుపతిరావు తెలిపారు. కొద్ది రోజుల క్రితం రాళ్లవాగు వంతెన పై నుంచి ద్విచక్రవాహనం, ఆటోలను వెళ్లనిచ్చారు. కాగా పూర్తి స్థాయిలో నిర్మాణం కాకపోవడంతో రాకపోకలు ఆపివేసినట్లు తెలిపారు. దీనిని గమనించి ఏటురునాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాలని వాహనదారులకు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# మాచర్ల ఆస్పత్రిలో మరో 3 డయాలసిస్ బెడ్లు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మాచర్ల : మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ విభాగంలో ప్రస్తుతం 7 బెడ్లు ఉండగా రోగుల సంఖ్య ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సూచనల మేరకు మరో 3 బెడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామని పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టరు ఎం.ప్రసూన తెలిపారు. బుధవారం ఉదయం ఆమె స్థానిక ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు.

# యూరియా కొరత నివారించాలి వ్యవసాయానికి సరిపడా అందించాలి

## సేవలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ పవార్ నాయక్ డిమాండ్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మాట్లాడుతూ రైతుల వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా DAP సప్లై చేయాలని మండలాల్లో యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ ఈరోజు కొమరారం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ ఇల్లందు మండలం 90% శాతం వ్యవసాయ ఆధారిత మండలామాని ఈ మండలాలలో వరి, మొక్కజొన్న, పత్తి మిరప, కంది తగు కూరగాయ పంటలు లాంటి అనేక రకాల పంటలు పండిస్తున్నారు ఈ పంటలకు సరిపడా యూరియా %ణాూా% దొరకక రైతులు తీరా ఇబ్బందుల పాల వుతున్నారని ఆందోళన చెందరు ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా డిఎపి ను సప్లై చేయాలని డిమాండ్ చేశారు ఈ ఈ సమస్య పరిష్కరించలనీ కొమరారంలో చుట్టుపక్కల ఉన్న రైతులందరూ ఉదయం 3 గంటలకు వచ్చి పడుతున్న వర్షానికి శాతం లెక్కచేయకుండా లైన్లో నిలుచున్నారని దేశానికి అన్నం పెట్టే రైతే రైతులందరికీ ఇలాంటి కష్టాలు రాకుండా చర్యలు చేపట్టాలని ఇది చాలా బాధాకరమైన విషయం వాపోయారు ఈ కార్యక్రమంలో మోడెం సంపత్,,పూసల శ్రీహరి, గుగులోతు వినోద్, బానోతు రాజేష్, జరపల కుమార్, తనగురు రవి, గుగులోతు కాలు జరపలా ఆనంద్ వాంకుడుత్ రవీందర్ జరపల సుజాత బాధావత నాజీ ధరావత్ తిరుపతి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారులి

# ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్ మంజూరు

## ఎంపీ అర్వింద్ కి లేఖ ద్వారా తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 23**



నిజామాబాద్ లో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్ట్ కి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు - ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరు అయ్యిందని రైల్వే మంత్రి, ఎంపీ అర్వింద్ కి లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. కాగా తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది.

## ఈ సందర్భంగా టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలు.

**తిరుమల నివాస్ న్యూస్ జూలై 23**



తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు (లాంజ్ లు) ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని నిర్ణయం. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతవరణం పెంపొందించేందుకు నిర్ణయం. తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ మరియు డీపీఆర్ రూపొందించాలని నిర్ణయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు, వివిధ దేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై టీటీడీ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సదరు కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయం. శ్రీవారిసేవను మరింత విస్తృత పరిచి భక్తులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు 4 కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి భక్తులు సైబర్ మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం. తిరుమలలోని కళ్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు మరింత మెరుగైన సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్యం, భద్రతను పెంపొందించేందుకు నిపుణులను సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం. తిరుమలలో పరిపాలన సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒకచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదం. అదేవిధంగా తిరుమలలో పాత బడిన హెచ్వీడీసీలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్ హౌస్, అన్నపూర్ణ క్యాంటీన్, కళ్యాణి సత్రాలను ఐఐటీ నిపుణుల సూచన మేరకు తొలగించాలని నిర్ణయం. పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిచాలని నిర్ణయం. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 320 ఆలయాలకు రూ.79.82 లక్షలతో మైక్ సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయం. ఒక్కొక్క మైక్ సెట్ ఖర్చు రూ.25 వేలు. వేద పరిరక్షణలో భాగంగా నిరుద్యోగులైన వేద పారాయణదారులకు దేవదాయశాఖ ద్వారా నిరుద్యోగ భృతిని చెల్లించేందుకు రూ.2.16 కోట్ల టీటీడీ నిధులు మంజూరుకు ఆమోదం. రాష్ట్ర దేవాదాయశాఖ సూచనల మేరకు శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు, భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు మూడు కేటగిరీలుగా విభజన. మూడు కేటగిరీల్లో రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటి వరకు ఒకే కేటగిరీ కింద రూ.10 లక్షలు చెల్లించే విధానంలో మార్పు. ఏపీ హైకోర్టు తీర్పు మేరకు టీటీడీలో కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పని చేస్తున్న 142 మందిని క్రమబద్ధీకరించేందుకు ఆమోదిస్తూ ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయం. ఈ సమావేశంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో శ్రీ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

# వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



కాకినాడ : కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఇటీవల సంచలనం రేపిన వ్యభిచారం కేసులో ఎస్పి బిందు మాధవ్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం డిఎస్పి శ్రీహరిరాజు ఆధ్వర్యంలో పోలీసులు వ్యభిచార గహాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేసినట్టు డిఎస్పి తెలిపారు. వక్కలంక వారి వీధి, మసీదు వీధి, కట్టమూరు పుంత ప్రాంతాలలో ఒకేసారి వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించామ న్నారు. ఈ దాడుల్లో మసీదు వీధికి చెందిన ఒక మహిళను, కట్టమూరు పుంతకు చెందిన ఒక మహిళను మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లలో ఇద్దరు వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళలకు సంబంధించిన అంశం వైరల్ అయ్యిందన్నారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇద్దరు పోలీసుల సస్పెండ్‌వ్యభిచార గహ నిర్వాహకురాలికి సహకరిం చారనే అభియోగాలపై కానిస్టేబుల్, హెూమ్‌గార్డును సస్పెండ్ చేసినట్టు ఎస్పి బిందు మాధవ్ తెలిపారు. పెద్దాపురం పోలీస్ అధికారులపై తదుపరి క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసినట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ జి.శివ రామకష్ణ, హెూమ్‌గార్డ్ సిహెచ్.శివ కృష్ణను సస్పెండ్ చేశామని, పెద్దాపురం ఎస్ఐ వి.మౌనిక, ఇతర అధికారులపై క్రమశిక్షణ చర్యల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేశామన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి



**ములుగు నివాస్ న్యూస్ జూలై 23**

ములుగు జిల్లాలో భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు విజ్ఞప్తి చేశారు బంగాళాఖాతంలో అల్పపీడన ధోరణి వల్ల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో తప్ప ఇంటి నుంచి బయటకు వెళ్ళకూడదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. వాతావరణ శాఖ సూచన మేరకు మృత్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని ఆమె తెలిపారు. భారీ శబ్దాలతో ఉరుములు కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .ఈ పిడుగుపాటుకు పశువులు, ప్రజలు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని ఆమె అన్నారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు. లోతట్టు మండలాలైన కన్నాయిగూడెం, ఏటురునాగారం మంగపేట, తాడ్వాయి, ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ కోరుతూ వినతిపత్రం పంపించారు....



**నివాస్ న్యూస్ అన్నమయ్య జిల్లా జులై 23**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ కోరుతూ వినతిపత్రం పంపించారు. రాజంపేటలో 1905 సంవత్సరం నుంచి 20 ఎకరాల విస్తీర్ణంలో బ్రిటిష్ పరిపాలన నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం ఉంది. నందలూరులో 305 ఎకరాల విస్తీర్ణంలో ఆల్విన్ కర్మాగారం ఉండేది. రాజంపేట పట్టణ నడిబొడ్డున నాలుగు న్యాయస్థానాల ప్రాంగణం, 15 ఎకరాలలో ఏ పి ఎస్ ఆర్ టి సి డిపో,రహదారులు మరియు భవనముల శాఖ విశ్రాంతి గృహము, కార్యాలయము,రెవిన్యూ, అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ,100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, రెవిన్యూ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. 1957 సంవత్సరం రాజ్యాంగ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం గా ఉంది. రాయలసీమ మొత్తానికి ఎలక్ట్రికల్ క్రిమిటోరియం కలిగిన ప్రదేశం. పెన్నా చెయ్యేరు నదులు కలిగిన ప్రాంతము. పంటలకు అనువైన సారవంత భూములు, పుష్కలంగా ఇసుక లభించే ప్రదేశము. పద కవిత పితామహులు అన్నమయ్య,భక్త కన్నప్ప, సహజకవి భక్త పోతన నడయాడిన నేల ఇది. అష్ట చిరంజీవులలో ఒకరైన శ్రీ పరశురాముని పేరున ఆలయం కల ప్రదేశం. నారద మహర్షిచే ప్రతిష్టించబడిన నందలూరులోని శ్రీ సౌమ్యనాథ ఆలయం, ఆడపూర్ వద్ద బౌద్ధ ఆరామాలు, కడప పెద్ద దర్గా వంశీయుల హుస్సేన్ దర్గా నందలూరులో ఉంది. శాంతి భద్రతలకు మతసామరస్యానికి ప్రతీక ఈ ప్రదేశం. అరటి మామిడి బొప్పాయి దోస తదితర పంటలు విస్తారంగా పండిస్తూ దేశవ్యాప్తంగా రవాణా చేస్తున్న ప్రదేశం. ఇక్కడ ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు విశ్వవిద్యాలయం కూడా ఉండడంతో విద్యా వ్యవస్థ బలియ0గా ఉంది. ముంబై చెన్నై మధ్య రాకపోకలకు అనుకూలంగా రోడ్డు మరియు రైల్వే సౌకర్యం కలిగిన ప్రదేశం. ఇక్కడి నుంచి కేవలం 90 కిలోమీటర్ల లోపు రేణిగుంట విమానాశ్రయం ఉంది. కొన్ని వేలమంది కార్మికులకు వివిధ రంగాలలో బ్రతుకుతెరువు అందిస్తున్న ప్రాంతం. పోలి, ఊటుకూరు, మన్నూరు, కృష్ణమ్మ చెరువుల వలన నీటి సౌకర్యం నిండుగా ఉంది. జిల్లా కేంద్రానికి అవసరమైన వనరులు వసతులు నీటి వ్యవస్థ అన్ని అన్ని సౌకర్యాలలో మేటిగా ఉన్న రాజంపేటను ప్రభుత్వం గుర్తించి పరిశీలించి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుచున్నాము

## 6వ భద్రాద్రి జిల్లా స్థాయి యోగాసన పోటీలు



**నివాస న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న 6వ జిల్లా స్థాయి యోగాసన పోటీలు కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని కమ్యూనిటీ హాల్ (హనుమాన్ దేవాలయం ఎదురుగా) లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధ్యక్షుడు వీర మహేశ్వర లింగం, జనరల్ సెక్రటరీ ప్రమీల బుట్టి, ఉపాధ్యక్షుడు జి.ఎం. నరసింహం మరియు సభ్యుడు ఇమామ్ కలసి జిల్లా క్రీడాధికారి పరంధామ రెడ్డి ఆహ్వానించి,కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. 10 సంవత్సరం నుండి 55 సంవత్సరాల సీనియర్స్ జూనియర్స్ లకు ఈ పోటు నిర్వహించబడును. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కొరకు ఫోన్ నంబర్ 90000 99958 ను సంప్రదించగలరనీ కమిటీ సభ్యులు కోరారు.

## బీజేపీ ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల కార్యశాల విజయవంతం





**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

చుంచుపల్లి మండల కేంద్రంలో ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల కార్యాచరణపై విస్తృత స్థాయి సమావేశం బీజేపీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. మండలంలో జరగబోయే ఎంపీటీసీ (12 స్థానాలు), జడ్పీటీసీ (1 స్థానము) కోసం పార్టీ అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిపించేందుకు అన్ని విభాగాల నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, మాజీ మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు బడే రమేష్, జనరల్ సెక్రటరీలు రతన్ లాల్ ,బుర్ర సతీష్,మాజీ మండల అధ్యక్షురాలు స్వప్న, సీనియర్ నాయకులు సొప్పరి క్రాంతి, పేరబోయిన నరసింహారావు, తుంపురు శివ, కోళ్ల హరీష్, భూపతి రమేష్, మంగీలాల్, తాతపూడి అనిల్, అఖిల్, మహేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు మరియు కార్యకర్తలు హాజరై, బీజేపీ విజయానికి తమ అంకితభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి, రాబోయే ఎన్నికలపై స్పష్టమైన కార్యాచరణకు దారితీసింది.

## స్థానిక ఎన్నికలుకలెక్టర్లకు ఈసీ ఆదేశాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, కావాల్సిన సామగ్రి సమాచారం నిర్ణీత నమూనాలో పంపించాలని సూచించింది. సెప్టెంబరు 30 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలనే హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలని, ఈ మేరకు కలెక్టర్లు సన్నద్ధంగా ఉండాలని నిర్దేశించింది

## విపక్షాల ఆందోళన ఉభయ సభలు వాయిదా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

పార్లమెంట్ సమావేశాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. ఇవాళ కూడా విపక్షాలు ఆందోళన చేపట్టడంతో గందరగోళం నెలకొంది. బీహార్ ఓటర్ల జాబితాపై ఆందోళన చేశాయి. వాయిదా తీర్మానంకు విపక్షాలు పట్టుబట్టాయి. స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో లోక్ సభ, రాజ్య సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.


## విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యం వైపు చూడాలి కాని మార్గంలోని కష్టాలకు భయ పడకూడదని, కష్టపడితే సాధించలేనిది ఏమి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు భోధించారు....






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యం వైపు చూడాలి కాని మార్గంలోని కష్టాలకు భయ పడకూడదని, కష్టపడితే సాధించలేనిది ఏమి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు భోధించారు. బుధవారం మల్కాజిగిరి మండలంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజిని జిల్లా అదనపు కలెక్టరురాధిక గుప్తాతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కాలేజీకి అవసరమైన మౌళిక వసతుల గురించి , కాలేజీలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కాలేజీ ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి ఏమి కావాలని అడుగగా అదనపు తరగతి గదులు, వాష్ రూమ్స్, ఫర్నిచరు, కంప్యూటర్లు, ల్యాబ్ అవసరమని ప్రన్సిపల్ తెలుపగా,వీటన్నింటికి అవసరమైన ఎస్టిమేషన్స్ వేసి నివేదికలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రిన్సిపల్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. విద్యార్థులు సమాధానమిస్తూ స్పోర్ట్స్, క్యాంటీన్,రవాణా సౌకర్యం కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైనవి సమకూరుస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

## 11 వేల యూట్యూబ్ ఛానల్ తొలగించిన గూగుల్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

వివిధ దేశాలకు సంబంధించి అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపిస్తూ.. గూగుల్ దాదాపు 11వేల యూట్యూబ్ ఛానళ్లను తొలగించింది. వీటిలో చైనా , రష్యా కు చెందిన ఛానళ్లు టాప్ లిస్టులో ఉన్నట్లు వెల్లడించింది. తొలగించిన వాటిలో కేవలం చైనాకు సంబంధించినవే 7,700 యూట్యూబ్ ఛానళ్లు ఉన్నట్లు తెలిపింది. అవి భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నాయని.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసిస్తూ పలు కంటెంట్‌లను పోస్టు చేస్తున్నాయని ఆరోపించింది.రష్యాకు చెందిన 2,000లకు పైగా యూట్యూబ్ ఛానళ్లు, ఇతర వెబ్‌సైట్లను తొలగించినట్లు గూగుల్ వెల్లడించింది. ఈ ఖాతాల్లో ఉక్రెయిన్, నాటోలను విమర్శిస్తూ.. రష్యాకు మద్దతిచ్చేలా సందేశాలను వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొంది. రష్యాలోని పలు సంస్థలకు కూడా ఈ ఛానళ్లతో సంబంధాలు ఉన్నట్లు తెలిపింది.హాఇటీవల గూగుల్ 20 యూట్యూబ్ ఛానెల్‌లు, నాలుగు ఖాతాలు, రష్యా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా సంస్థకు సంబంధించిన ఓ బ్లాగును తొలగించినట్లు వివరించింది.చైనా, రష్యాలతో పాటు ఇరాన్, తుర్కియే, ఇజ్రాయెల్, రొమేనియా, అజర్‌బైజాన్, ఘనాకు చెందిన యూట్యూబ్ ఛానళ్లను కూడా తొలగించినట్లు గూగుల్ తెలిపింది. ఆయా దేశాలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే.. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా అసత్య వార్తలు ప్రసారం చేస్తున్నందువల్ల వాటిని నిలువరించడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. 2025 మొదటి త్రైమాసికంలో గూగుల్ 23,000లకు పైగా ఖాతాలను తొలగించింది. మెటా సైతం ఇటీవల దాదాపు 10 మిలియన్ల నకిలీ ప్రొఫైల్‌లను తొలగిస్తున్నట్లు ప్రకటించింది.


## రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను (ఫ్లాట్స్)ను వేలం విధానంలో కాకుండా, నిర్ణీత ధర నిర్ధారించి విక్రయిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ అన్నారు...





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేందుకే, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను (ఫ్లాట్స్)ను వేలం విధానంలో కాకుండా, నిర్ణీత ధర నిర్ధారించి విక్రయిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ అన్నారు. లాభాపేక్ష లేకుండా, మార్కెట్ ధరలకంటే తక్కువలో అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే ఈ ఫ్లాట్లను కేటాయిస్తున్నామని ఆయన అన్నారు. స్వగృహ కార్పొరేషన్ఉన్నతాధితాధికారులు సి.భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులతో కలిసి బుధవారం ఉదయం పోచారం, నాగోలు బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోచారం వద్ద మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. అల్మార్లాలు/ కబ్ బోర్డులు కూడా నిర్మితమైన రెడీ టు ఆక్యుపై గా ఉన్న ఈ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు ప్రజలకు మంచి అవకాశమన్నారు. 13 నుంచి 16 లక్షల రూపాయల్లో సింగిల్ బెడ్ రూం, 19 నుండి 22 లక్షల్లో డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు బహిరంగ మార్కెట్ లో ఎక్కడా లభించవన్నారు. ఫ్లాట్ విస్తీర్ణం ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించామని, అదే ప్రైవేటు సంస్థలైతే ఇందుకు అదనంగా మరో 20-30 శాతం అదనంగా విస్తీర్ణానికి ఖరీదు కడతారన్నారు. రాజీవ్ స్వగృహ లాభాపేక్షమైన సంస్థ కాదనీ, కనుకనే వాస్తవ విస్తీర్ణంలోని కట్టడపు విస్తీర్ణాన్ని మాత్రమే పేర్కొంటున్నామని మేనేజింగ్ డైరెక్టర్ వివరించారు. పోచారం సద్భావనా టౌన్ షిప్ లో ఇప్పటికే సుమారు వెయ్యికు పైగా కుటుంబాలు నివసిస్తున్నారని, సింగిల్ బెడ్ రూం 255 ఫ్లాట్లు, డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు 340 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని కూడా లాటరీ విధానంలో కేటాయిస్తామన్నారు.గతంలో ఎవరికి ఏ ఫ్లాట్ కేటాయించలనే దానిని లాటరీ ద్వారా నిర్ధారించేవారని, కానీ ఈసారి ఒకే దరఖాస్తుతో, కొనుగోలు దారులు తమకు నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే ఆప్షన్లు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఫ్లాట్లను ప్రత్యేకంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకునే నిర్మించినందున, వారి సౌలభ్యం కోసం, ప్రాజెక్టు టౌన్ షిప్ లోనే , ఆసక్తి ఉన్న వారికి బ్యాంకు లోన్లు ఇచ్చేలా ఆయా బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటా వారి కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎండి శ్రీ గౌతమ వివరించారు. ఇవే కాకుండా, పోచారం ప్రాంతంలోనే వివిధ ఉద్యోగ సంఘాలు, కో ఆపరేటివ్ సొసైటీలు, ఇతరత్రా సంస్థలు ఏకమొత్తంగా కొనుగోలు చేసేలా రూఫ్ పూర్తి అయి, గోడల వరకు నిర్మితమైన టవర్లను కూడా విక్రయిస్తున్నామన్నారు. వీటిని కొనుగోలు చేయడానికి సుమారుగా 20 గ్రూపుల వరకు ముందుకు వచ్చాయని చెప్పారు. స్థానికంగా టౌన్ షిప్ నకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే అంశంపై అధికారులతో మాట్లాడతానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారుఅన్నిసదుపాయాలతో నిర్మితమైన ఉన్న పోచారం రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ లో మార్కెట్ కంటే తక్కువకా అందుబాటులో ఉండే ధరలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు....

## స్మార్ట్ మీటర్లు పెడితే మరిన్ని భారాలు



చిలకలూరిపేట : విద్యుత్ స్మార్ట్‌మీటర్లతో ప్రజలపై మరిన్ని భారాలు పడతాయని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. స్మార్ట్‌మీటర్ల ప్రమాదంపై పట్టణంలోని ఏలూరి సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం పట్టణ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా తీర్మానం చేయడంతోపాటు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ అదానీ కంపెనీలకు లాభం చేకూర్చడానికే స్మార్ట్ మీటర్లని, వీటి ఖరీదును 93 నెలలపాటు ప్రజలపై వేయడంతోపాటు బిల్లుల భారాన్నీ ప్రభుత్వం మోపనుందని చెప్పారు. ఇప్పటికే వివిధ రకాల ఛార్జీలతో కలిపి కరెంటు బిల్లు రెట్టింపు వస్తోందని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్లు, భారాల విషయంలో వైసిపి, కూటమి ప్రభుత్వాలకు తేడాఏమీ లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే విద్యుత్ వినియోగంలో కీలకమైన సమయాల్లో అధికంగా వసూలు చేస్తారని, ముందుగా రీఛార్జి చేసుకుంటేనే విద్యుత్ సరఫరా అవుతుందని, అది అయిపోయిన వెంటనే సరఫరా నిలిచిపోతుందని వివరించారు. ఈ విధనాలకు వ్యతిరేకంగా 5న అన్ని పట్టణాల్లో ధర్నాలు చేయడంతోపాటు సబ్‌స్టేషన్‌లలో వినతిపత్రాలు ఇద్దామని, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో ఆగని వాన ఉదయం 6 నుంచే ఈ ఏరియాల్లో వర్షం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

హైదరాబాద్?లో పలు చోట్ల మంగళవారం రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. హైటెక్ సిటీ, మాదాపూర్, షేక్ పేట్, బంజారాహిల్స్, యూసఫ్ గూడ సహా పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే వర్షం మొదలైంది. వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్పేట్, ఖైరతాబాద్, నగర్, ఎర్రగడ్డ, బోరబండ, సనత్ నగర్ పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తూనే ఉంది. కూకట్?పల్లి ఏరియాలో చిన్న చిన్న చినుకులు పడుతున్నాయి. మాదాపూర్?లో రోడ్ల పైకి నీరు చేరుకుంది. గ్రేటర్ సిటీలో మంగళవారం సాయంత్రం నుంచి వాతావరణం మారిపోయింది. పలుచోట్ల గాలులలో కూడిన వర్షం కురిసింది. ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాఫిక్ జామ్ ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అవకాశం ఉంటే ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హెూమ్ ఆప్షన్ ఎంచుకోవడం బెటర్. రానున్న రెండు, మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, రంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వనపర్తి, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.

# శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడిన భారత్




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

80వ స్థానం నుంచి 77వ స్థానానికి చేరుకున్న భారత్ శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో టాప్‌లో సింగపూర్ సింగపూర్ పాస్‌పోర్టుతో 193 దేశాలకు వీసా-ఫ్రీ జర్నీ భారత్ పాస్‌పోర్టుతో 59 దేశాలకు వీసా-ఫ్రీ ప్రయాణం

# ఏపీలో నకిలీ మద్యం తయారీ కేసులో దర్యాప్తు ముమ్మరం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

మేడ్చల్?లోని కృష్ణా ఫార్మా అనే కంపెనీ నుంచి స్పిరిట్ సరఫరా అవుతున్నట్టు ఏపీ ఎక్సైజ్ శాఖ నిర్ధారణ శానిటైజర్ల ఉత్పత్తికి ఇచ్చిన అనుమతి దుర్వినియోగం. కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలని తెలంగాణ సర్కార్ కు లేఖ రాయాలని ఏపీ ఎక్సైజ్ శాఖ నిర్ణయం

# పొదుపు చేస్తేనే ఎదుగుతాం

నాదెండ్ల : ప్రతిఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, డబ్బును ప్రభుత్వ బ్యాంకుల్లోనే దాచుకోవాలనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బిఐ) ముఖ్య ఉద్దేశ్యమని కెనరా బ్యాంక్ సాతులూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మారుతి శ్రీనివాసులు అన్నారు. సాతులూరు సచివాలయం మీటింగ్ హాలు ఆర్‌బిఐ సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి నివాస్ న్యూస్ జూలై 23**

డెవలప్‌మెంట్ అగ్రిమెంట్.. సేల్, జీపీఏ స్టాంప్ డ్యూటీ తగ్గింపు 4 శాతం నుంచి 1 శాతానికి తగ్గించిన ఏపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా ఏపీ ప్రభుత్వం నిర్ణయం.

# చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు మంత్రి సవిత



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 23**

ఆంధ్రప్రదేశ్ : చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చేనేత వస్త్రాలపై జిఎస్‌టి మినహాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. నూతన సహకార సంఘాలను ఏర్పాటుతో పాటు, నిద్రాణస్థితిలో ఉన్న సంఘాలను బలోపేతం చేస్తామన్నారు.


# రాజధాని రైతులకు గుడ్ న్యూస్



**అమరావతి నివాస్ న్యూస్ జూలై 23**

రాజధాని అమరావతి రైతులకు కౌలు జమ చేసిన ప్రభుత్వం. ఈ రోజు ఉదయం నుంచి రైతుల అకౌంట్లలో జమ అవుతున్న కౌలు. బ్యాంక్ లు వారీగా జమ అవుతున్న కౌలు. పెండింగ్ లో ఉన్న రెండు ఏళ్ల కౌలును అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించిన కూటమి ప్రభుత్వం. మళ్ళీ ఈ ఏడాది కౌలును కూడా ఈ రోజు ఉదయం నుంచి రైతుల అకౌంట్లలో జమ చేస్తున్న ప్రభుత్వం.

# ఆకాశ్ దీప్ స్థానంలో ఆ ప్లేయర్లకు ఛాన్సిల్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్ట్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా కెప్టెన్ గిల్ మీడియాతో మాట్లాడారు. ఆకాశ్ దీప్ ఈ మ్యాచుకు అందుబాటులో లేరని, అయినా మేం 20 వికెట్లు తీస్తామన్నారు. అతడి స్థానానికి అన్షుల్ కంబోజ్, ప్రసిద్ధ కృష్ణ పోటీ పడుతున్నట్లు చెప్పారు. కరుణ్ నాయర్ 50 పరుగులు చేస్తే సెట్ అవుతారన్నారు. మూడో టెస్టులో గాయపడిన పంత్ ఈ మ్యాచులో వికెట్ కీపింగ్ చేస్తారని గిల్ క్లారిటీ ఇచ్చారు.

# సహాయనిధి చెక్కుల పంపిణీ

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు బుధవారం ఆర్థిక సాయం అందించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని 17 మంది లబ్ధిదారులకు రూ.17,57,352లు విలువైన చెక్కులను, ప్రమాద బీమా కింద మరో రూ.5 లక్షలు కలిపి మొత్తం రూ.22,56,352 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం ముఖ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలవగలిగా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కొత్తమాసు సుబ్రమణ్యం, కంచర్ల సత్యనారాయణగౌడ్, పెరుమాళ్ల మల్లికార్జున, పయ్యావుల ప్రసాద్, బివి సుబ్బారెడ్డి, గోపాల్ నాయక్, పాలడుగు వెంకటకోటయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు గౌడ్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

# అకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ మిక్కిలినేని మను చౌధరి ఐఏఎస్ మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై సమీక్ష...





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి :- కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మిక్కిలినేని మను చౌధరి ఐఏఎస్, అదనపు కలెక్టర్ శ్రీమతి రాధికా గుప్తా ఐఏఎస్ తో కలిసి, ఈరోజు ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి మరియు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జనరల్ హాస్పిటల్), కుత్బుల్లాపూర్ కు ఆకస్మికంగా సందర్శన చేశారు. ఈ సందర్శనలో కలెక్టర్ ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పెడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు మరియు శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా మరియు ఈ-ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ఏబి హెచ్ బీ కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టీబీ) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా, అవసరమైన మౌలిక వసతులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలపై అధికారులు తక్షణమే నివేదికల రూపంలో ప్రతిపాదనలు తమ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. అంతేకాక, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా సూచించారు. డాక్టర్ శోభారాజ్, డిప్యూటీ సివిల్ సర్జన్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి (ఇన్‌ఛార్జ్) డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి డాక్టర్ సంగీత్, ఫైనాన్స్ ఆఫీసర్ మరియు జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి ఆర్అండ్‌బీ (అర్-బి) శాఖ, తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ఎమ్ఐడీసీ) శాఖ అధికారులు మండల రెవెన్యూ అధికారి (ఏం ఆర్ ఓ)ఇతర ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు....

# హత్నూర లో జ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం యువతకు కొత్త దిక్సూచి.





సంగారెడ్డి, జూలై 23,నివాస్ న్యూస్......అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గల్లా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన జ్ఞాన కేంద్రం జూలై 22, 2025 మంగళవారం రోజున ఘనంగా ప్రారంభమైంది. ఈ కేంద్రం విద్యకు, అభివృద్ధికి, యువతకు మార్గనిర్దేశనకు సేవలు అందించనుంది. ఈ ప్రారంభోత్సవంలో శ్రీ రవి గల్లా గారు, శ్రీ లక్ష్మణ్ గారు మరియు శ్రీ దుర్గేశ్ గల్లా గారు, శ్రీ నల్లోల ఎల్లయ్య గారు శ్రీ నాల్లోల దశరథ్ గారు హాజరై, జ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో శ్రీధర్ గల్లా గారు మాట్లాడుతూ జ్ఞాన కేంద్రం ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వనరులు, కంప్యూటర్ సదుపాయాలు, విద్యా మౌలిక సదుపాయాలు మరియు ప్రేరణాత్మక శిక్షణలు అందించబడతాయి. ఇది హత్నూర ప్రాంత యువతలో విద్యాపట్ల చైతన్యం పెంచేందుకు ఒక గొప్ప అడుగు అవుతుంది. అని పేర్కొన్నారు ఈ కేంద్రాన్ని విజయవంతంగా స్థాపించేందుకు సహకరించిన, కొండగల్లా రవి గారికి ప్రతి ఒక్కరికి, గ్రామ ప్రజలకు, దాతలకు అంబేద్కర్ యువజన సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు , శేఖర్ , పోచి , నరేందర్ , పి.శ్రీధర్ గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలలోని స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో

## ఉండే వారిని గుర్తించి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు తహసీల్దార్లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టరు మను చౌదని తహసీల్దార్లను ఆదేశించారు....






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23, నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లాలో ని తమ తమ మండల ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలోని స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారిని గుర్తించి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు తహసీల్దార్లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టరు మను చౌదని తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడాల, భూదాన్ ల్యాండ్ లను గుర్తించి లిస్టు పంపాలని తహసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సూచిరాచారు. స్లమ్స్ ను అభివృద్ధి చేయాలని అక్కడ అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో కేటాయించిన లబ్దిదారులే ఉంటున్నారా, లబ్దిదారులు కాకుండా వేరే వాళ్లు ఉంటున్నారా, కేటాయించిన ఇళ్లను అద్దెకు ఇచ్చినారా అనే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని, అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఒక బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు పంపాలన్నారు. భూభారతి లో భాగం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షి నిర్వహించి ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి, వాటి తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యల పై కలెక్టరు మాట్లాడుతూ ఎక్కడ వర్షపు నీళ్లు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండే స్థలాలను గుర్తించి నిరంతరం మానిటర్ చేయాలన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించేలా చూడాలన్నారు. ఆర్బిఎస్కె బృందాలు హాస్టల్స్ ఇనిస్టిట్యూట్స్, స్కూలు వెళుతున్నారా అని తెలుసుకోవాలన్నారు. రేషన్ కార్డులు ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్న చోట డిఎస్ఓ తో సమన్వయం చేసుకుంటూ అవసరమైతే అదనపు లాగిన్ ఐడిలు తీసుకొని పెండింగ్ ను క్లియర్ చేయాలన్నారు. కొత్త మున్సిపాలిటీలలో ప్రజల అవసరాల నిమిత్తం ఏమైన ప్రతిపాదనలు ఉంటే తనకు నివేదికలు పంపాలననారు. నీర్ణీత ప్రొఫార్మాలలో కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను పొందుపస్తూ లిస్టులను తనకు పంపాలన్నారు. భారీ వర్షాల సందర్భంగా స్కూల్స్, గ్రామ పంచాయతీలు, కాలేజీలు, మండల భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, నిర్మాణాలను ముందుగా గుర్తించి అక్కడ ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో మిడ్ డే మీల్స్, వంట సామాగ్రిని తరచుగా పరిశీలించాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, ఏలాంటి సమస్యలు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు....

# మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం



**మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జులై 23**

కొత్తగూడలో రాళ్లతోటే వాగులో చాపల కోసం వెళ్లి గల్లంతయిన వ్యక్తి ఆగబోయిన నరేష్ మృతదేహం కోసం వాగు ప్రవాహాన్ని పొక్లైన్ సహాయంతో వాగు ప్రవాహాన్ని దారి మళ్లించిన పోలీసులు మూడు గంటల పాటు ప్రోక్లేన్ సహాయం తో దారి మల్లించి వెతుకుతున్న కొత్తగూడ ఇన్చార్జి ఎస్ఐ రవికుమార్ రాత్రి వర్షం పడితే వాగు ప్రభావం పెరుగుతుందని ఏ సమయమైనా తీసే వెళ్తామని అంటున్న పోలీసులు

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 23**

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌లో పెద్దిరెడ్డిని కలిసిన కొలికపూడి పెద్దిరెడ్డితో కాసేపు మంతనాలు జరిపిన కొలికపూడిగత కొన్నిరోజులుగాటీడీపీలో వివాదాస్పదంగా మారిన కొలికపూడి తీరుటీడీపీఎమ్మెల్యే వైసీపీ కీలక నేతను కలవడంపై సర్వత్రా చర్చ.

# ఉచితంగా హెూమియో వైద్యం చేసే హాస్పిటల్ ఇదే



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 23**

భారతదేశం అంతటా 26 ప్రభుత్వ హెూమియోపతి రీసెర్చ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో ఒకటి కృష్ణా జిల్లాలోని గుడివాడ టాప్ 2వ స్థానంలో నిలిచింది. ఇక్కడ అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా చేస్తారు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి అనుభవం కలిగిన వైద్యులు హెూమియోపతి మెడిసిన్ ఇస్తారు. ఈ మందులతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రజలు ఇక్కడి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# జోరువానలోనూ 'సుపరిపాలన'



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు మండలం సంజీవరాయునిపేటలో బుధ వారం వర్షంలో కూడా గిద్ద లూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. వర్షం కురుస్తు న్నప్పటికీ జనాలు ఎమ్మెల్యే వెంట నడిచారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీపై విమ ర్శలు సంధించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు పడవని వైసిపి నాయకులు చేసిన దుష్ప్రచారం గుర్తు చేసి, చంద్రన్న పాలనలో రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల తీరు, శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్‌ల నీటి తీరు వివరించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం దీపం పథకం అమలు, అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు రూ.5కే కడుపునిండా భోజనం, తల్లికి వందనం పథకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి రూ.13 వేలు నగదు జమ చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ నెలాఖరుకు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.7,000 అలా మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో గంజాయి బ్యాచ్ ఆగడాలు..!





**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 23**

రెండు వేర్వేరు ఘటనల్లో గంజాయి మత్తులో యువకుల వీరంగం

1. హైదరాబాద్ లో కారు బోనెట్ పై ఎక్కి బెదిరింపులకు పాల్పడిన యువకుడు.
2. మిర్యాల గూడ లో ఏకంగా ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టిన గంజాయి బానిసలు..!

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్లలో ఆర్టీసీ బస్సుకు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైన బస్సు..! నైట్ హాల్ట్ కోసం పార్క్ చేసిన TS05Z0047 బస్సుకు ఇలా నిప్పు పెట్టారు..!

# విశాఖలో 'హరిహర వీరమల్లు' ప్రీరిలీజ్ ఈవెంట్.

## ఆంధ్రా వర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో ప్రీరిలీజ్ ఈవెంట్.. హాజరైన పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, ఎం.ఎం కీరవాణి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 23**

విశాఖ ఎప్పుడూ నా గుండెల్లో ఉంటుంది.. గతంలో నోవాటెల్ నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. అప్పుడు విశాఖ మొత్తం వచ్చి నోవాటెల్ ముందు కూర్చుంది.. డిప్యూటీ సీఎంగా కాకుండా మీకు ఇష్టమైన హీరోగా మాట్లాడుతా గత ప్రభుత్వ హయాంలో రూ.10-15 టికెట్? తో ఇబ్బందులు పెట్టారు బీమ్లా నాయక్ సినిమాను విజయవంతం చేశారు.. నా సినిమా చూడండని చెప్పేందుకు చాలా సిగ్గుగా ఉ ంటుంది. ఓటు వేయండని అడిగేందుకు ఎలా ఇబ్బంది పడతానో ఇదీ అలాగే.. ప్రత్యర్థులు దూషించినా ఆ పార్టీ సర్పంచులకు డబ్బులు సమానంగా పంచాం నాకు ఇవ్వడమే తెలుసు కానీ అడగడం తెలియదు : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు నివాస్ న్యూస్ జూలై 23**

వీరశైవ లింగాయత్ సమాజం పటాన్చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ గోల్డ్ మెడల్ విన్నర్స్‌కు రూ.7 కోట్లు గ్రూప్-ఏ ఉద్యోగాలు ఢిల్లీ గవర్నమెంట్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 23**

లాస్ ఏంజిల్స్‌లో 2028 లో జరగబోయే ఒలింపిక్స్ క్రీడల్లో విజయం సాధించిన వారికి ఢిల్లీ గవర్నమెంట్ మూడు సంవత్సరాల ముందుగానే నజరానా ప్రకటించింది. ఢిల్లీ ఒలింపిక్ క్రీడల విజేతలకు నగదు బహుమతిని భారీగా పెంచడం విశేషం. ముఖ్యమంత్రి ఖేల్ ప్రోత్సాహన్ యోజన కింద ఢిల్లీ ప్రభుత్వం మంగళవారం (జూలై 22) జరిగిన క్యాబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ తరఫున ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన విజేతకు రూ.7 కోట్లు నజరానాను ప్రకటించారు. అంతేకాదు బంగారు పతకం సాధించిన అథ్లెట్లకు గ్రూప్ -ఉద్యోగాలు లభించనున్నాయి. సిల్వర్ మెడల్ విజేతలకు రూ. 5 కోట్లు.. కాంస్య పతక విజేతలకు రూ. 3 కోట్లు అందజేయబడతాయి. సిల్వర్, కాంస్య విభాగాల్లో విజయం సాధించిన వారికి గ్రూప్ ఉద్యోగాలు లభిస్తాయి. గతంలో ఒలింపిక్, పారాలింపిక్ పతక విజేతలకు గోల్డ్ మెడల్ విజేతకు రూ. 3 కోట్లు, సిల్వర్ మెడల్




విజేతకు రూ.2 కోట్లు, కాంస్య పతక విజేతలకు రూ. 1 కోటి చొప్పున బహుమతి ఇచ్చేవారు. గత ఏడాది 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ తరఫున 16 క్రీడాంశాల్లో 117 మంది పోటీపడగా.. కనీసం 10 నుంచి 15 పతకాలైనా వస్తాయని అభిమానులు ఆశించారు. కానీ, అభిమానుల ఆశలు ఫలించలేదు. ఊరించి ఊరించి చివరికి ఆరు పతకాలతో సరిపెట్టుకుంది మన దేశం. ఇందులో ఐదు కాంస్యాలు, ఒక రజత పతకం ఉన్నాయి...

# గుండ్లవాగు, జలగలంచ వాగుల వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు నివాస్ న్యూస్ జూలై 23**

ములుగు మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు మరియు ఎస్పీలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించిన మంత్రి సీతక్క గ్రామ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేయాలి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క బుధవారంరోజు ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరుద ఉధృతిని పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందిని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే ఈ నెంబర్ కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల



గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు అదే విధంగా గ్రామాలలో శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం ఎల్లమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ జులై 23**

బుధవారం రోజు తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ తల్లీ అర్రెం ఎల్లమ్మ అనారోగ్యం తో మరణించగా ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రేస్ నాయకులరా ఇకనైనా మేల్కోనండి..!

**వాస్తవాలు.. గమనించండి**
**ప్రజాలకు అనుగుణంగా ఇకనైనా అభివృద్ధి పనుల ను చేపట్టండి**
**ప్రజల బాధలు చూశారుగా..**
**సమస్యలపై ప్రశ్నిస్తే... కేసులతో భయపేడతారా ..?**
**ప్రజల కోసం అండగా నిలుస్తాం**
**సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జులై 23 మణుగూరు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు అనే ఇబ్బందులు, పడు తున్నారని, కోడిపుంజుల వాగు, మెట్టవాగు, కట్ట వాగు పూడికతీ త పనులలో జరిగిన అలసత్వా న్ని ప్రశ్నిస్తే కేసులతో కాంగ్రెస్ నాయకులు, బెదిరింపు లకు పాల్పడుతున్నారని, సామా జిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది వర్షా ల ను వరదలను దృష్టిలో ఉంచు కొని వాగు పనులను సక్రమంగా నిర్వ హించాలని తాను కోరా నని, దానికి కొంతమంది కాంగ్రెస్ నాయకులు వాస్తవాలు తెలు సుకోకుండా మాట్లాడారని విమ ర్శించారు. నిన్న మొన్న కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరడం, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతూ, అనేక మంది నిరాశ్ర యులగా మారారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు మేలుకొని వాస్తవాలు గమనిం చాలని హితువు పలికా రు. ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టాలని, ప్రజలకు వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలన్నా రు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే కేసు లతో భయపెట్టేందుకు కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రయత్ని స్తున్నారని, ప్రజాస్వామ్య బద్ధం గా ఆ కేసులను ఎదుర్కొని, సమ స్యల పై పోరాడుతానని పేర్కొ న్నారు.





# ఆలయాల్లో 10 ప్రణాళికలు అమలు : మంత్రి ఆనం

పల్నాడు జిల్లా : ఆలయాల్లో అర్చకులకు ప్రతినెలా కనీసం రూ.25 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. నరసరావుపేట పట్టణానికి బుధవారం వచ్చిన ఆయన ఎమ్మెల్యే అరవిందబాబుతో కలిసి 'సుపరిపాలన, తొలిఅడుగు' కార్యక్రమంలో పల్గొన్నారు. అనంతరం స్థానిక పట్టాభిరామస్వామి గుడిలో మంత్రి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయాల్లో 10 కీలక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.